ఆంధ్రభూమి వివిధ వాఙ్మయ సంపుటి

ఆదివారం 9-1-1966

కథాగాన ప్రకాశిక

[17]

(తాళదంచిక తరువాయి)

అంబడిపూడి రామనాథ శాస్త్రి

శ్రీశైల తెలాలి సమీపమున వల్లభాపుర మనుక నివచించుచు పిమ్మట గుంటూరులో స్థిరవాసి మేర్పరచుకొనిరి। కళాగానములు కొన్ని స్వయముగ రాసుకొని చెప్పుచుండువారు। మిక్కిలి ప్రతిభాత్వము వీరి రూపము। మధ్యోపాధ్యాయ కథాగాన మనుట స్వయముగా వ్రాసిన పేరుతులతోను కొన్ని పిన వీరభద్రుని (శాస్త్రుల రి) పద్యములతోడను నిర్వహించుచుండువుడు భక్తిరసము పొంగి పొరలి కనుబొమలు నెరిసిన వారు। వీరి యనుభవము వారిది। ఎవని ముక్కు జానికి తిన్నను। ఎవని కైనను శాపలసినది। అనందము। సర్వాకారణ

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాస హంస"

పాతూరి మధుసూదనరావు

జిజ్ఞాసులగు మహర్షుల హృదయములో కలిగిన ఆవేదనకు సమాధానము లభించినది। సర్వసంగ పరిత్యాగము అందుకు సాధ్యమైనది। వారిది శాంతా సంగతి లేని బ్రహ్మచర్య వ్రతము। శాశ్వతోపదేశములేని సద్విధేయత్వము। మమత్వము లేని వానప్రస్థము। "అహంకారము" లేని గృహస్థాశ్రమము। ఆహా! భారతీయ సంస్కృతి పరాభూతము కానిది। పరాభవము పొందనిది। అది అన్నము చెందని పెన్నిధి।

స్థిర నిశ్చయముతో పవిత్రమైన అర్హ హృదయములో ప్రవేశించిన పరాశక్తి తపస్విని గుర్తింప బడినది। క్రమముగా పరాశక్తి అక్షర రూపధారిణియై, ధరణిపై పాయలుగా నిరపాయముగా ప్రవహించుచుండగా ప్రవంతివలె భాషా యోగపాత విశేష కృతి ధరించి పురుషోపదేశక్రమముగ అర్హ హృదయముల నుండి వెలువడినది। అది నిరవధిక నిష్యంద మాన పీయూషము। భారతీయ స్త్రీకృతమైన ఆయమృతము సంస్కృతమై ఆవిష్కరించి భారత భూమి పాతివ్రత్యమైనదని నిరూపించినది।

గడ్డము పెంచి హృదయమును, శిరోజములను పెంచి వీపును కప్పుకొని ద్వంద్వ సహిష్ణులై కటికనాతి పీటపై కదలక కూర్చుని కనులు మూసి కొని ముక్కుకొన చూపు నిలిపి విను వీరిలో, శారదాపథములో పక్షల శుపన ములలో మనోరథమును ప్రయాణము చేసి తిరిగి తిరిగి జీవన పరిశీలనములు మానవ జాతికి శీలమును ప్రసాదించి శుభీలవులను చేసి కలోపానకులనుగా తీర్చి దిద్దినవి। కళాశక్తి మానవునిలోని మహాత్మ్యమును వ్యక్తము చేయుచు కల్మషములను త్రోయుచు జాతి సర్వ కారణమయ్యును అప్రాప్య భౌతిక సాధన రూపముగా పరిణమించి గంట కొట్టి జ్ఞాపాలయ జ్వారాయ తెరిపించినది। అదివరకు అదృశ్యము ఇప్పుడు దృశ్యమైనది। ఆ చిత్రాల దేవాలయములో పరవ్యాప్తి యున్నది। అయాచార శక్తి తన చేతి వ్రేళ్ళ కొనలతో జాతే నిర్మించుకొన్న వీణాతంత్రులను మీటు చున్నది। తంత్రులపై పలికెడు పలుకు లన్నియు జాను సృష్టించిన ప్రపంచము నందలి అన్ని పదార్థములకు నామకరణ మహోత్సవము చేయుచున్నవి। అవుడా వీణా నాదములలో మానములేని శాలము కూడ స్వరములను అళ్ళయించి ప్రమాణము ప్రమేయమైనది। జానిమ్మ మంటిదే అటు అగుటచేత జాతావనుకూల స్వరప్రయుక్తిలో రస సిద్ధికి అదియు ఒక సాధనమై పవిత్రమైనది। అదే అదృష్టము। తొలుకరు జల్లులలోని చల్లనిగాలి మెరుపులు నన్నవి అలుకు పృథ్వీ సంతాపములు పడ్డుడు చెట్టు కూడ చివర కొమ్మలలు ఊపుచు ఆనందించుట ఆ పరాశక్తి చెలి లాని వీణామృదుల స్పర్శముల ప్రేరణ చేతనే। అవివంచి ఆసారస్యశాలయము లోపల బ్రహ్మాండములో పింగాండము వలె నున్నది। అందులో నివసించు నాద బ్రహ్మము కనకాంగి మేళనముతో రాగజగత్సృష్టికు ప్రక్రమించినది। అపుడు వల్లకిలో అన్నియు శుద్ధ స్వరములే పలికినవి। సృష్టిసాగినది। తృప్తితీరకనోవుటచే కల్పనములు సంకల్ప మాత్రముతో అరుగుచున్నవి। కృత్రిమముగా నినాదములు ఖరకర ప్రియములు, మేఘరంజనములు। మోహనములు, కళ్యాణ మయములు। శ్రీమయములు శంకరాభరణములు జనరంజనములు మొదలగు కోటాను కోట్ల రాగిణులు సేవింప నాదబ్రహ్మ దర్బారు చేసినది। నాదబ్రహ్మ స్వరమందరులతో యోగిరుటచే రాగదేవతలు జన్మించిరి। కోటిల్లు సప్తస్వర మందరుల భజించి త్యాగరాజ గురుమూర్తి నాదబ్రహ్మ కృపా పాత్రుడయ్యెను। రాగదేవతలు శబ్దదేవతలతో కూడుటచే స్తుతిదేవతలు జన్మించిరి। స్తుతిదేవతలు కాలమానదేవతలతో యోగిచుటచే గాన దేవతలు ఉద్భవించిరి। వీరిని సామదేవతలందురు। అనగా సమముగా స్తుతులు ప్రయుక్తములగుట అని శాస్త్రార్థము। ఇట్లున్న గానదేవతలు పరమాత్మ బోధకముగ వెలయు కళా దేవతలతో యోగించుటయే కళాగానము అనబడెను। కళాగాన యోగము వలన జ్ఞాన విజ్ఞానము లుదయించి జీవ పరసుఖ సాధనములయ్యెను। సుఖమను నది నిరతిశయ సుఖమును జ్ఞప్తికి దెచ్చు నన్నిహిత సాధనము। అది అనుభవ వేద్యము। నిరతిశయ సుఖమే నిశ్రేయసము। కళాగానమునందు కలుగు జ్ఞానము యోగసాధనమనుటకు,

"గీతి జ్ఞానేన యోగః స్యాత్"

అను మాతసంహితలోని వచనమ ప్రమాణము।

కథాగాన దేవతను ఉపాసించు మానవుడుపొందని భాగ్యములులేవు, పొందతగు పొందుట యనగా తత్త్వరూప జ్ఞానములో స్థైర్యము లేకపోవుటయేకాని అన్యము కాదు। జ్ఞానములో స్థైర్యము అభ్యాస సాధ్యము। అభ్యాసము, సహవాస లభ్యము అనబడెడు విధములు। కథాగానము యొక్క స్థూలత్వమును భావించుటలో ధర్మాధర్మ ప్రసక్తియున్నది। ధర్మప్రవర్తమైన కథాగానము పరాశక్తిజ్ఞానసాధనము। దానివల్ల ముక్తదశను పొందుదురు। ధర్మప్రసక్త కథాగానము అయపథమునకుఅప్రతిష్ఠకును కారణమగును। కథాగానము నందు వేలకువేల జీవిత చరిత్రములు లోకములు దేవతలు శబ్దములు గేయములు రాగములు కాలమానములు అన్ని లోకములు నున్నవి। పరాశక్తి వీణలో కథాగానము చేయుటకు తంత్రులెడుడు కదలుతో అప్పుడే జగత్సృష్టి ఆరంభమగును। శబ్దము అర్థము నామరూపములు క్రియలు ఆ నినాదములతో ఏ ఎప్పటికప్పుడు అప్రయత్నముగ అవాలోచితముగ జన్మించును ప్రపంచమన బడును।

ఆ వీణాపాదమును ఆపి పరమేశ్వరి శక్తి బ్రహ్మతో కాదాత్మ్యము చెందువేళ ప్రపంచమంతయు ప్రళయము చెందును। మరల ఆమె వీణాపాదమునకు ఉపక్రమించుటే సృష్టి।

ప్రళయములో ఆ వీణాపాదము లేదు। అది వినబడకపోవుటవలన జాగరూకరము, ప్రాణము, మనస్సు, చిత్తము, అహంకారములు నాకు లేకుండపోయెను। కోటాను కోట్ల సంవత్సరములనుండి యుగ యుగములనుండి సృష్టములైన జగములలో నేను జన్మించి చూచుచున్నా పరాశక్తి మ్రోయించు వీణా నినాదము ఆగిపోయినప్పుడు నేనును లయమై చూచినవన్నియు మరచి లక్ష్యించుచున్నాను। ప్రళయములో కూడ "అది ప్రళయము" అని గుర్తించు శక్తి నా కథాగాన పాఠమున కలుగుచేమో యని తపించుచున్నాను। కాని మరల నేను జన్మించగు। ఇక నేను ప్రళయ శాంతిని గుర్తించి అనుభవించినది ఇతరులకు చెప్పుటయెట్లు? కనుక, ఎన్ని యుగములైన జన్మించుచు చూచినవన్నియు చెప్పుచు ఇట్లు సంతసించుచు నా అనేకము

కట్టుటచే ముముక్షుత్వము కాదను కొనెదరేమో! నాకు కథాగానము ద్వారా లభ్యమైనంత సులభముగా ఇతరులకు లభ్యముకాదని నా యూహ।

పరాదూపస్థితిలో కథాగానము తయ్యు ప్రణవమై నిలిచినది। దైవరూపమయ్యు। అదే 'ఉ'కారరూప పరారూపమను నది 'ఉ'కారరూప కథాగానము గానమైనది। కథాగర్భితమైన గానము అంతమై పర్యవసానము జరిగి (అశబ్దము) అవ్యాకృతత్వమునకు సంజ్ఞిగా నుండు 'మ్' ఆ కృతిలో కలిసినది పిమ్మట ఈశ్వరుడనైతీని। ఈ విషయమునుగూర్చి అమ్నాయము చెప్పగా తెలిసికొంటిని

"యోవేదాదౌ స్వరఃప్రోక్తో వేదాంతే చ ప్రతిష్ఠితః
తస్య ప్రకృతి లీనస్య యః పరః స మహేశ్వరః"

శా: వేదములయందు మొదట 'అగ్నిమీళే పురోహితం' 'ఇషేత్వోర్జేత్వా' ఇత్యాది మంత్రములున్నవి। ఈ మంత్రములకు మొదట ఏ స్వరము చెప్పబడెనో వేదాంతమునందును ఏ స్వరమున్నదో ఆ స్వరమే ప్రణవము! (అ+ఉ+మ్+ఃఓమ్)। "ఓమిత్యేతదక్షరమిదగ్ం సర్వం" అను శ్రుతివలన ప్రకృతి యంతయు ప్రణవమునందు లీనమైయున్నది। అనగా బ్రహ్మాండిష్ణు ఈశ్వరులు సర్వ ప్రపంచము ప్రణవమునందే ఉన్నవి! 'అ, ఉ మ్' అనునవి విరాట్, హిరణ్యగర్భ, అవ్యాకృత తత్త్వములు। విరాట్ స్వరూపమగు 'అ' కారమును, హిరణ్యగర్భరూపమగు "ఉ" కారమునందు లీనము చేయవలెను। మఱల 'ఉ' కారమును అవ్యాకృత తత్త్వమగు "మ్" కారము నందు లీనము చేయవలెను। అనగా విశ్వమంతయు మనస్సు సమిష్టి రూపము నందును, దానిని మూల ప్రకృతియందు లీనము చేయవలెనని శాస్త్రార్థము। ఇట్లు లీనము చేయగా పిమ్మట ఉండు తురీయ రూపమే మహేశ్వరుడు (పరమాత్మ) అగును. అది సర్వగతమును నిత్యమైనది। దానిని పొందుటయే కథాగానము యొక్క ఫలము। అ ది రోజు బ్రహ్మ, విష్ణువు, ఈశ్వరులకును నిలయము। కథాగానమును ఉపాసించుటచే దేశాభ్యుదయము జనగణమునందు కమత్యము వంతవించును। ఉపాసకులు స్థిర సంపదలు, చిరాయు రారోగ్య భాగ్యములు సత్సంతానమును పొందుదురు।

సంపూర్ణమ కథవద్వ్యాఖ్యా
కథాగాన బ్రోశాశిశా
మధుసూదన సంజ్ఞప్తా
యోగసిద్ధ్యై శివాంకిశా
"ఓం తత్సత్"

వసంత పెళ్లి

కథానిక

అంబానికి బతగా నీటుగా డ్రస్సు వేసుకుని కీచి ఒలకబోస్తూ తి య్య గా మాట్లాడుతాడు। ప్రతి సంవత్సరంవార్షికోత్సవ సందర్భంలో అతను యూనియన్ సెక్రటరీగా ఇచ్చే ఉపన్యాసాలకు అందరూముగ్ధులయ్యేవారు. అంతేకాదు అతనికి ఫస్టు ప్రయిజు ఇవ్వాలని పట్టు పట్టేవారు.

ఆటువంటి తెలోమూర్తి ప్రిన్సిపాల్ గారి దృష్టిలో పడడం సహజమే. వాను మొట్టమొదటి సంవత్సర వార్షికోత్సవ సందర్భంలో ఇచ్చిన ఉపన్యాసం ఎంతో గంభీరంగాను, ఆకర్షణీయంగాను ఉండబట్టే సభ ముగిసిన తర్వాత ప్రిన్సిపాల్ తనకారులో కూర్చోపెట్టుకుని వానిని ఇంటికి తీసుకుని వెళ్ళారు. ఇది చూసిన ప్రతి విద్యార్థి ఎంతో అసూయ పడ్డాడు కాని ఏం చేయగలరు?

ప్రిన్సిపాల్ గారి బంగాళాలో అడుగు పెట్టిన వాను కంటికి ఇంపుగా కన్పించినది ఒక్క వసంత మాత్రమే అప్పటికి వసంతకుపదిహేనేళ్లకన్నా ఎక్కువఉండవు, డ్రాయింగ్ రూంలో కూర్చున్న ప్రతి ఒక్కరికీ అందించింది వసంత తన పెళ్లి శుభలేఖలు. కాలేజీలో అంతా వింతగా చెప్పుకుంటున్నారు. వసంత ఒక కొరకరాని కొయ్య. పైగా ప్రిన్సిపాల్ గారి ఏకైక పుత్రిక. పి యు.సిలో చేరి ఆరు నెలలైనా కాలేదు. అందరినీ ఏడిపించుకు తింటూంది. ముఖ్యంగా విద్యార్థులంతా ఈ అంశాల జరిగేకు బుద్ధి చెప్పడ మెలాగో తెలియక పంచవర్ష ప్రణాళికలను పరిశీలిస్తున్నారు. ఆ విద్యార్థి బృందానికి నాయకుడు వాను చెప్పరావు. అతగాడు ఫెనలీయరు బి. ఎస్సి చదువుతూ తన ప్రతాపాన్ని ప్రదర్శిస్తున్నాడు. వాను ఒక పెద్ద ఆజారీదారుగారి సుపుత్రుడు-తల్లి లేని పసివాడు. అల్లారు ముద్దుగా పెరిగిన బిడ్డ తండ్రి 'బిలాయి'ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. ఆయనకు నెలకు పెయ్యి రూపాయల వరకు ఆదాయం ఉంటుందని అందరూ. వానుకు నెలకు రెండువందల యాభై రూపాయల చెక్కు ఫస్టు తారీకు రాగానే వస్తుంది. దర్జాగా ఫ్లాట్లాను గదిలో ఒంటరిగా కాపురముంటున్నాడు.

వాను సుందరరూపి. పైగా నొక్కు నొక్కుల జుత్తుతో అందరినీ ఒక్కటే ఆకర్షిస్తాడు. భగవంతుడు ప్రసాదించిన శుక్లపక్ష చంద్రుని కళాకాంతులు వసంతలో ప్రాపరం ఏర్పరచుకుని నిండు వున్నమికోసం వేచివున్న చకోరపక్షిలా ఆమె శరీరం తగిన భాగస్వానికోసం గాలి స్తూంది. వలలో చిక్కిన వాను ఆమె వాడి చూపులకు లొంగిపోయాడు. ఆమె చిరునవ్వుతో వాను సు ఆహ్వానిస్తూంటే ప్రదర్శనాలలో చదివిన సౌందర్య కన్నులు గుర్తుకువచ్చాయి. వాను ఆమె సౌందర్యానికి ముగ్ధుడై కుర్చీలో కూలబడ్డాడు!

"ఏమోయి, వానూ. మా అమ్మాయి వసంత భౌర్తుపారం చదువుతూంటిలే. దానికి కాస్త ఇంగ్లీషు లెక్కలు చెప్పాలి. ప్రతిరోజూ సాయంకాలం నాతో కాదులో మా ఇంటికిరా ఒక గంట సేపు పాఠంచెప్పేటాలు." అని వానుని కోరాడు. ఫిన్సిపాల్ గారు.

"ఆ:ఆ. అలాగే.....నండీ. తప్పకుండా ప్రయత్నిస్తాను." అంటూ వసంత అందించిన కాఫీ కప్పు తీసుకున్నాడు.

అయితే ఇవాళ దశమీ గురువారం ఆరోజు నేటినుండి ప్రయివేటు చెప్పు అని ప్రిన్సిపాల్ గారు ఆజ్ఞాపించారు. కాదు కాదు కాలోయే మామగారి రూపంలో వేడుకున్నారు రంగారావు గారు. కాలేజీలో ప్రిన్సిపాల్ గాని ఇంటివద్ద రంగారావుగారేగా!

చల్లని పిల్లవాయువులు శరీరాలను తేలికగా జాకుతూంటే ముందు వసారాలో కూర్చుని పాఠం ప్రారంభించాడు వాను. వసంత కూడా వాను సౌందర్యానికి దాసోహమంది. వాను పాఠం చెప్తూంటే అతని విశాల నేత్రాలపైనే ఉంది వసంత దృష్టి, ఆ కళ్లలోని శాంతి కిరణాలు తన శరీర భాగాల్ని పరిశీలిస్తున్న వేమోననిపించింది వసంతకు. తొలి చూపులోనే వసంత వానుకు లొంగిపోయింది.

రంగారావుగారు కాఫీ పలహారాలు ముగించుకుని క్లబ్బుకు వెళ్లిపోయారు. ఇక ఇంట్లో మిగిలింది వాను. వసంతలు, వంటగదిలో కామమ్మ వంటచేస్తూంది. ఆమెకు యాభై ఏళ్లకుపైగా వేడుంటాయి వసంతను పెంచి పెద్దచేసి రంగారావు గారి మన్ననకు పాత్రురాలైంది. రంగారావుగారి స్వంత తోబుట్టువులా ఉంటూ వారింట్లోనే స్థిరపడిపోయింది కామమ్మ ఆవిడ భర్త మిలిటరీలో చేరి మరి తిరిగి రాలేదుట. యుద్ధంలో చనిపోయినట్లు ఏ వార్తారాలేదు. ఏకాకిగా ఉన్న కామమ్మకు రంగారావుగారు సహాయ పడ్డారు. దిక్కూమొక్కూలేని ఆమెను ఆదరించి వసంతను పెంచేభారం ఆమెకు అప్పంగించారు. ఎంతో విశ్వాసంతో వసంతను పెంచి పెద్దచేసింది కామమ్మ. వసంత కూడా కామమ్మను "పెద్దమ్మా" అని ప్రేమతో పిలుస్తూంటే సంతోషంతో కామమ్మకళ్లు ఆర్ద్రమయ్యేవి.

వాను మొదటి రోజు పాఠంబాగానే చెప్పాడు. తర్వాత క్రమంగా ప్రేమ పాఠాలు బోధించసాగాడు వసంత లేత హృదయంలో ప్రేమబీజాలు నాటాడు వాను.

వెంటనే కాంతారావుగారు ఉత్తరం వ్రాసారు. ఆ ఉత్తరం చదువుతూంటే రంగారావుగారికి అమితానందం కలిగింది వాను వసంతల పెళ్లికి తనకేమీ అభ్యంతరం లేదని వ్రాసారాయన. ఉభయం గోవ్యంగానే ఉంటారు రంగారావుగారు.

* * *

కాలేజి వాతావరణంలో మా ర్పు వచ్చింది విద్యార్థిలోకమంతా పసిగట్టింది ఎక్కడ చూసినా వాను, వసంతల పేర్లే వినబడుతున్నాయి...కాదుకాదు- కన్పిస్తున్నాయి గోడలపైన!

ఇద్దరు విద్యార్థులు వరండాలో చిలబడి రహస్యంగామాట్లాడు కుంటున్నారు అది నరిగ్గా గరల్సు కెయిటింగ్ రూంకి సమీపంలోనే జరిగింది. లోనకూర్చున్న వసంతకు ఇతర విద్యార్థినిలకు లీలగా విన్పించాయి. ఆ విద్యార్థుల చిలక పలుకులు!

"వసంతే వాను ని ప్రేమించిందట. కాని వాను ఇష్టపడడం లేదట.

"పోరా, అంతా తప్పుడు వార్తవీతి. మన వానుగాడే వసంతను వలలో వేసుకున్నాడుట.

"కాదు వానుగారు వివాహం జరుగుతే ప్రేమ నశిస్తుందని వాఅభిప్రాయం ప్రేమలేని పెళ్లి ఎందుకుచెప్పండి?' అంది నువ్వుకూ 'వసంతా నీవు ఇంతాప్రపంచం చూడలేదు. సాంఘిక మూల్యాలను ఎదిరించే ధైర్యం మనకులేదు. అందుకే వివాహమనే శాశ్వతబంధం స్త్రీ పురుషుల మధ్య ఏర్పడింది. మన దేశంలో ఆధ్యాత్మిక చింత ఎక్కువ అందుకే ప్రేమించుకుని వివాహం చేసుకోడం మనవాళ్ళకు కిట్టదు' అని వాను వసంత ముఖకళికలను పరిశీలించాడు. కాని ఆమెకు వాను సమాధానం తృప్తినిచ్చినట్లులేదు.అందుకే వసంత మౌనంవహించింది.

* * *

కాలచక్ర గమనంలో రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.వాను సహాయం వల్ల వసంత స్కూలు పైనల పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకుంది. ప్రిన్సిపాల్ రంగారావుగారు వానుకుఖరీదైన రిస్టువాచీ బహుమానమిచ్చారు. వసంత కూడా వానుకు ఘనంగా టీ పార్టీ ఇచ్చింది.

సాయంత్రం తీరుబడిగా కూర్చుని పదో ఆ లో చి స్తూ రంగారావుగారు రేడియో ట్యూనింగ్ చేసారు. పిలోన్ నుంచి చక్కని తెలుగు పాటలు వస్తున్నాయి వాను వసంతలు పిక్చరుకు వెళ్లారు. వాళ్లిద్దరిని చూసి మురిసి పోయారు. 'వాను నిజంగా వాకు తగిన అల్లుడు'అని అనుకుంటూ 'కామమ్మా'అని పిలిచాడు వంట గదిలో అన్నంవార్చి చెయ్యికడుక్కుంటూన్న కామమ్మ తణంలో పెద్ద గదిలోకివచ్చింది.చెయ్యి తుడుచుకుంటూ 'ఏం బాబూ, పిలిచారు?! అని అడిగింది.

'ఏం లేదు కామమ్మా, మన వసంత పెళ్లి గురించి మాట్లాడుదామని పిలిచాను' అన్నారు ఉత్సాహంగా.

'అవును బాబూ, అమ్మాయికి ఇక రెండు నెలల్లో పద్దెనిమిదవ యేడు వస్తుంది. వేగం పెళ్లిచేసి అల్లుణ్ణి ఇంటికి తెచ్చుకోవాలి' అంది అల్లరికం సంగతి గుర్తుకుతెస్తు 'అదేమిటి కామమ్మా, వసంత అత్తవారింటికి వెళ్ళాలిగాని మనమలు మనింటికెందుకు వస్తారు?' అన్నారు రంగారావుగారు 'ఎందుకు కాదు బాబూ,మీకున్నది ఒక్కగానొక్క పిల్ల ఆ పిల్లను అత్తవారింటికి పంపుతే ఇక మిమ్మల్ని చూసేదెవరు?'అంది.

'అవునుకదా కాని ఈ రోజుల్లో ఇద్దరికముడే అల్లుళ్ళు ఎక్కడున్నారు కామమ్మా?' అని ఎదురు ప్రశ్న వేశాడు.

'మన వాను బుద్ధిమంతుడు అమ్మాయికి కూడా ఇష్టమే బాబూ వాళ్లిద్దరు చిలకా-గోరింకల్లా ఉంటారు' వానును అడిగిచూడండి!'అని గలబా ఇచ్చింది కామమ్మ.

"సరేలే, నువ్వు ఇక నీ పనిచూసుకో అని ఆలోచనలో పడ్డారు రంగారావుగారు. వాను బుద్ధిమంతుడే. కాలేజీలో కూడా ఎంతో తుంటుగాను ఉత్సాహం

ఎ. వి. వి. నరసింగరావు

ఆ ప్రేమికులకు పెళ్ళెందుకు? హాయిగా ప్రేమించుకుంటూనే జీవితం గడువవచ్చుగా?! అని అడిగింది వసంత.

'అవును వసంతా ప్రేమికులు ప్రేమికులుగానే జీవిస్తేవారు ధన్య జీవులవుతారు. కాని సంఘమనే దొంతి ఉండగా పాంఘిక మూల్యాలకు అనుగుణంగా స్త్రీ పురుషులు నడుచుకోకపోతే అవినీతి విస్తరిస్తుంది. అందుకే వైవాహిక జీవితాన్నే కోరుకోవాలి. భార్యా భర్తల మనసులు కలిసిన తర్వాత వివాహం చేసుకుంటే తప్పేముంది?!అని సమాధానమిచ్చాడు వాను.

'కాదు వానుగారు వివాహం జరుగుతే ప్రేమ నశిస్తుందని మాఅభిప్రాయం ప్రేమలేని పెళ్లి ఎందుకుచెప్పండి?' అంది నువ్వుకూ 'వసంతా నీవు ఇంకా ప్రపంచం చూడలేదు. సాంఘిక మూల్యాలను ఎదిరించే ధైర్యం మనకులేదు. అందుకే వివాహమనే శాశ్వతబంధం స్త్రీ పురుషుల మధ్య ఏర్పడింది. మన దేశంలో ఆధ్యాత్మిక చింత ఎక్కువ అందుకే ప్రేమించుకుని వివాహం చేసుకోడం మనవాళ్ళకు కిట్టదు' అని వాను వసంత ముఖకళికలను పరిశీలించాడు. కాని ఆమెకు వాను సమాధానం తృప్తినిచ్చినట్లులేదు.అందుకే వసంత మౌనంవహించింది.

* * *

కాలచక్ర గమనంలో రెండు సంవత్సరాలు గడిచిపోయాయి.వాను సహాయం వల్ల వసంత స్కూలు పైనల పరీక్షలో మంచి మార్కులు తెచ్చుకుంది. ప్రిన్సిపాల్ రంగారావుగారు వానుకుఖరీదైన రిస్టువాచీ బహుమానమిచ్చారు. వసంత కూడా వానుకు ఘనంగా టీ పార్టీ ఇచ్చింది.

సాయంత్రం తీరుబడిగా కూర్చుని పదో ఆ లో చి స్తూ రంగారావుగారు రేడియో ట్యూనింగ్ చేసారు. పిలోన్ నుంచి చక్కని తెలుగు పాటలు వస్తున్నాయి వాను వసంతలు పిక్చరుకు వెళ్లారు. వాళ్లిద్దరిని చూసి మురిసి పోయారు. 'వాను నిజంగా వాకు తగిన అల్లుడు'అని అనుకుంటూ 'కామమ్మా'అని పిలిచాడు వంట గదిలో అన్నంవార్చి చెయ్యికడుక్కుంటూన్న కామమ్మ తణంలో పెద్ద గదిలోకివచ్చింది.చెయ్యి తుడుచుకుంటూ 'ఏం బాబూ, పిలిచారు?! అని అడిగింది.

'ఏం లేదు కామమ్మా, మన వసంత పెళ్లి గురించి మాట్లాడుదామని పిలిచాను' అన్నారు ఉత్సాహంగా.

'అవును బాబూ, అమ్మాయికి ఇక రెండు నెలల్లో పద్దెనిమిదవ యేడు వస్తుంది. వేగం పెళ్లిచేసి అల్లుణ్ణి ఇంటికి తెచ్చుకోవాలి' అంది అల్లరికం సంగతి గుర్తుకుతెస్తు 'అదేమిటి కామమ్మా, వసంత అత్తవారింటికి వెళ్ళాలిగాని మనమలు మనింటికెందుకు వస్తారు?' అన్నారు రంగారావుగారు 'ఎందుకు కాదు బాబూ,మీకున్నది ఒక్కగానొక్క పిల్ల ఆ పిల్లను అత్తవారింటికి పంపుతే ఇక మిమ్మల్ని చూసేదెవరు?'అంది.

'అవునుకదా కాని ఈ రోజుల్లో ఇద్దరికముడే అల్లుళ్ళు ఎక్కడున్నారు కామమ్మా?' అని ఎదురు ప్రశ్న వేశాడు.

'మన వాను బుద్ధిమంతుడు అమ్మాయికి కూడా ఇష్టమే బాబూ వాళ్లిద్దరు చిలకా-గోరింకల్లా ఉంటారు' వానును అడిగిచూడండి!'అని గలబా ఇచ్చింది కామమ్మ.

"సరేలే, నువ్వు ఇక నీ పనిచూసుకో అని ఆలోచనలో పడ్డారు రంగారావుగారు. వాను బుద్ధిమంతుడే. కాలేజీలో కూడా ఎంతో తుంటుగాను ఉత్సాహం

(మిగతా రేపటి పేజీలో)

జంతు సంక్షేమం: మన కర్తవ్యం

ప్రపంచములోగల ఏ దేశ ప్రభుత్వం చేయని ఒకానొక విశిష్ట కార్యం మన జాతీయప్రభుత్వంచేసింది. జంతు సంక్షేమమునకుగాను ఒక కేంద్రమును ప్రభుత్వపు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రతిష్ట మన ప్రభుత్వము నకేదక్కింది. ప్రపంచంలో ఏవో దేశాలుయున్నాయి, ప్రతి దేశానికి ఒక ప్రభుత్వంఅంటూవుంది. కాని మన ప్రభుత్వంఖలె ఏ ప్రభుత్వం జంతు సంక్షేమాన్ని గుర్తించలేదు. జంతువులు మనవంటివే. మనవలే స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవించుటకు భూటికి గల జన్మసిద్ధ అధికారమును అశోక చక్రవర్తి చక్రమునే చిహ్నముగా, ఆ మహనీయుని సిద్ధాంతములనే ఆదర్శముగా పెట్టుకొనిన మన ప్రభుత్వం గుర్తించింది. 1960వ సంవత్సరంలో జంతు హింసానివారణ శాసనమును ఆమోదించింది. అది పరిగా అమలుపరచునట్లు చూచుటకుగారు. జంతువులపట్ల ప్రజలవరును క్రౌర్యంగా ప్రవర్తించకుండా యుండేటట్లు జీవకారుణ్యసంస్థలద్వారా ప్రచార,ప్రబోధములు జరిపించుటకు గాను జంతుసంక్షేమ కేంద్రమును 1962వ సంవత్సరం మార్చి 19వ తేదీన ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఆవాడ. వ్యవసాయశాఖకు అనుబంధంగా ఏర్పాటుచేయబడినజంతుసంక్షేమ కేంద్రమునకు శ్రీమతి రుక్మిణీదేవి అరండేలుగారు అధ్యక్షులుగా యుంటున్నారు. ప్రతి సంవత్సరం జనవరి 14నుండి 20వ తేదీవరకు జంతుసంక్షేమ వారోత్సవములు దేశమంతటా జరిపించ వలెనని ఆమె నిశ్చయించారు. యావద్భారత దేశంలోని ద్వితీయ జంతుసంక్షేమ వారోత్సవములు నిర్వహించబడి నవి.

జనవరి 14 మనకు సంక్రాంతి క్రొత్తసస్యములు యింటికి రావడంతో కర్షకులు ఆనందంతో పరవశించేదినమది. కర్షకులేకాదు, దేశంలోఉంటున్న ఆబాలగోపాలం ఆహ్లాదవడే శుభదినం. పశువులకు పర్వదినమనుటకు. ఈఆందరును ఆనందముగా యుంటున్న యీ పవిత్ర వారంలోనే జంతుసంక్షేమ వారోత్సవములు జరిపించుటకు నిశ్చయించడం కడుము దావహం.

బాధపడుచున్న జంతువుల గూర్చి ప్రజలు ఆలోచించేటట్లు, వాటి బాధా నివారణార్థం మూట్లాడేటట్లు, వాటి బాధా నిర్మూలనార్థం పూనుకొనేటట్లు ప్రజలలో ఉత్సాహాన్ని రేకెత్తించాలనే సంకల్పమే యీ జంతు సంక్షేమ వారోత్సవములు జరిపించుటలోగల ఉద్దేశం.

జంతువులను హింసించకుండా యుండుటయేకాదు. వాటిని ప్రేమతో కూడిన చూపుతో చూడాలి. మన పిల్లలను ఎంత అల్లారు ముద్దుగా చూస్తు వళ్ళకోసమ యుగ పురుషుడు శ్రీకృష్ణుడు ప్రబోధిస్తున్నాడు. ఇది ఒక్క అర్జునుని పరకేకాదు. యావత్ప్రజానికి యీ ప్రబోధం వర్తిస్తుంది. అర్జునుని నిమిత్త మాత్రంగా పెట్టుకొని తీర్చాడాయన.

గాంధీజీ కూడా 1928 వ సంవత్సరంలో ఢిల్లీలో దక్షియా మెడికల్ కాలేజీకు ప్రారంభోత్సవంచేస్తూ తోటి జీవులపై మనం కనీసం చూపవలసిన దయాభిమానములను చూపలేకపోతే ప్రతి రోజు మనలను ఆశీర్వదించమని, కరుణించమని మనంచేసే దైవప్రార్థనలు వృథా అన్నారు. దైవప్రార్థన మనపై ప్రసరించవేమోపాలంటే ఆ దైవం సర్వభూతములలో నిండి నిలిచే కృతమై యున్నాడు గాన ఏ ప్రాణిని ఏ విధంగాను హింసించకుండా మెలగడం ముఖ్యం.

జంతువులలో అన్నీకూడా మనకు సేవచేస్తూనే యున్నాయి. జంతువులలో ముఖ్యంగా గోవును ప్రతి భారతీయుడు పవిత్ర ప్రాణిగా భావిస్తాడు. మన భారతదేశంలో పురాతనకాలంనుండి గోవుకు మాతృస్థానం యివ్వబడింది. మనలను కనిన తల్లి రెండు సంవత్సరములవరకే మనకు పాలుయిస్తుంది. ఆ తర్వాత ఆమె యివ్వలేదు. అడుగుటకే మనం సిగు పడతాం. కాని గోవు అట్లాగాక తన పిల్లకు యిచ్చినట్లే మనకు కూడా పాలు యిస్తుంది. ఎంత వయస్సులో మనం నేరుకొన్నప్పటికి పాలుమండి పెరుగు. పెరుగునుండి వెన్న వెన్ననుండి నెయ్యి తయారుచేసుకొని కమ్మగా మనం భోజనం చేయకలుగుతున్నాం. ఈ దృష్టితో చూస్తే గోవు తల్లికంటే గొప్పదిగా కనబడుతుంది. గావో విశ్వస్యమాతరః "అన్నారు పెద్దలు ప్రతి తల్లితనకున్న బిడ్డలకే తల్లి కాలేదు. ఆమె పుత్రవ్యామె సంతతి వరకే పరిమితంకనుక అవుమాత్రం నిజాల విశ్వానికే అనని అంటేళయో క్తికానేరదు.

"గోబ్రాహ్మణెభ్యః శుభమస్తునిత్యం" అని హిందువులు తాము చేయుసంధ్యావందనంలో ఉచ్చరించుకుంటూ యుండ లేదు. అగ్రవర్ణములవారైన బ్రాహ్మణులకంటే గోవుకు ప్రథమ స్థానం

(మిగతా రేపటి పేజీలో)

పీలా రామకృష్ణ
(గౌరవ పశుసంక్షేమాధికారి)

ఎదుర్కొనుటకు సందేహించం ఎందుకంటే పిల్లవాడు మన యాధీనమందికి దయాపాత్రుడు గనుక పోలాయంలో యున్న. మాయా మర్మము లేమాత్రం యెరుగని ఆ పసివాడు నిర్దయకు గురియగుచు బాధపడడం మాకు చూడలేము గనుక జంతువులు యింతకన్న కష్టమైనవి అని తమ బాధలను ఏ మాత్రం వ్యక్తం చేయలేవు. తమ శాలాలను మనకు అర్థ మయ్యే భాషలో అని వ్యక్తం చేయలేక పోవడం,తమకు శాసనే అని రక్షించుకొనలేక పోవడం మొదలైన బాటివల్ల అని మనకుండి నిష్ప్రయోజనమైనప్రేమను ఆదరణను కోరుచున్నాయని చెప్పవచ్చును.

"అద్వేష్టా సర

వసంత పెళ్లి

(శివ పేటి తరువాయి)

ప్రిన్సిపాలుగారు కూడా వచ్చి కారులో ఎక్కారు.

ఇంట్లో అడుగుపెట్టగానే రెండు కప్పుల కాఫీ అందించింది కామమ్మ. పోళ్లల్లో ఆశీనులై కాఫీ సేవిస్తూ అడిగారు రంగారావుగారు.

'ఏం కామమ్మా కాఫీ బాగా కలిపావే ఇవాళ లాలా రుచిగాఉంది' అని నవ్వారు.

'ఏమో బాబూ. వృద్ధాప్యం సమీపిస్తుంది. ఏదో నాకు నేత్రసైనట్టు కలిపాను' అంది కామమ్మ.

'మరి వసంత పెళ్లికి కూడా అలాగే కలపాలి కామమ్మా' అన్నారు నవ్వుతూ.

'దానికేం బాబూ. దేనికు సంబంధం చూడండి ఒకటో రకం కాఫీ తయారు చేస్తాను' అని ఉత్సాహంగా అంది.

'పోనీవన్నా నాకు పెళ్లివద్దు అలాగే పోయిగా ఉంటాను' అంది వసంత.

'అదేమిటమ్మా పద్దెనిమిదోయేడు కూడా వస్తూంది. నువ్వు ముట్లా చేయకపోతే ఎలాగమ్మా?' అన్నారు రంగారావుగారు.

'అదికాదు నాన్నా. నాకు పెళ్లంటే ఇష్టంలేదు. ఒకవేళ మీరు అంతగా బలవంతం చేస్తే ఎవరినైనా 'ప్రేమించాలా!' అని నవ్వింది. 'పిచ్చిపిల్లా' పెళ్ళంటే జోక్కుల్లాలనుకున్నావా? నాకిష్టంకలిగిన్నన్నట్టి పెళ్ళి చేసుకుని సుఖంగా బ్రతకాలమ్మా' అంది కామమ్మ.

'నువ్వు ఊరుకో పెద్దమ్మా నాకు పెళ్ళివద్దూ. పెదాకులూవద్దు' అని విసుక్కుంటూ లోపలికి వెళ్ళిపోయింది.

కామమ్మ రంగారావుగారు విస్తుపోయి ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

* * *

ఇప్పుడు కాలేజిలో వసంత మారిపోయింది. విద్యార్థులను కవ్వించి, వారి చేత ప్రేమలేఖలు వ్రాయించుకుని అవి అధ్యాపకులుగారికి సమర్పించేది.

"ఇదేమిటి వసంతా? నేను ప్రిన్సిపాలుగా ఉండిగానే ఈ విద్యార్థులు నీకు ప్రేమలేఖలు వ్రాస్తున్నారా? అని కోపంతో వాళ్లను పిలిపించి వసంత యెదుటనే చీవాట్లు పెట్టేవారు. ఇది విద్యార్థులలోకానికే అవమానకరంగా ఎంచబడింది. ప్రస్తుతం యూనియన్ కార్యదర్శిగా ఉన్న వానుకు వరి తగిలింది తప్పని సరిగా విద్యార్థులకు ఇకనే అమ్మాయిలను వివరిస్తూ ప్రిన్సిపాలుగారికి పిటిషన్ దాఖలు చేసాడు. దాంతో వసంత మరీ రెచ్చిపోయింది. వానుకు తగిన బుద్ధి చెప్పాలని తండ్రిని పేడుకుంది...కాదు కాదు ప్రోత్సహించింది. అయితే రంగారావుగారు వానుపై ఏమీ చర్యతీసుకోలేదు. కాలాయే అల్లునిపై ఏమి చర్య తీసుకోగలరు? అన్నిటికీ మౌనమే వహించారు. ఇక విద్యార్థులను అదుపులో పెట్టే మార్గమేలేదు. ప్రిన్సిపాలుగారు తటస్థంగా ఊరుకోడం అరాజకానికి దారి తీసింది. ఫలితం విద్యార్థులంతా ఏకమై వాను వాయకత్వంలో "సమ్మె" ప్రారంభించారు. కాలేజీ అంతా కారు మేఘావృతమయింది. వసంత మరునాడు కొడుకుతో ఉన్న కాలి నర్సులాగ తనన్నేహితురాండ్రను కూడా ఉసికొల్పింది. కాని వసంతకు అంతగా ఉపయోగపడలేదు. పైగా "ఎందుకే వసంతా లేనిపోని గొడవలన్నీ. కల్పించుకుని ఆ వానును రెచ్చగొట్టడం దేనికి? హాయిగా చదువుకుని పరీక్షవ్రాయి చక్కగా వానును వెళ్లాడు" అని నెమ్మదిగా అనేసరికి హామీ పడగవిప్పి ఉసికలుపెస్తూ నాట్యం చేసినట్లు చిందులు త్రొక్కి వారంభించింది వసంత. ఇప్పుడు నిజంగా నే వసంతకు తోటి విద్యార్థులపై కోపం వచ్చింది. ప్రిన్సిపాల్ గారి అమ్మాయి కదా అని ఇక ఎవ్వరూ ఆమె విషయంలో జోక్యం కల్పించుకోలేదు. ఆమె అనవసరంగా అల్లరి చేస్తూందని అందరికీ తెలుసు. వసంత ప్రాణ స్నేహితురాలు యామిని మాత్రం వసంతను మంచి మార్గంలో పెట్టదలచింది. వెంటనే వాను వద్దకు వెళ్ళింది.

'చూడండి వానుగారూ మీ విద్యార్థులంతా సమ్మెచేయడం మానుకోండి' అంది యామిని.

'అదెలా కుదురుతుంది? వసంత ఎపాలజీ చెప్పకుంటే సమ్మె విరమిస్తాం' అన్నాడు వాను.

'మీరు పట్టుదలలకు పోతున్నా రేకాని ప్రిన్సిపాల్ గారు ఏంత బాధపడుతున్నారో మీకు తెలుసా? అలుచూస్తే కన్నకూతురి మొండిపట్టు ఇటుచూస్తే మీరంతా కాలేజీ ప్రతిష్ఠనే రచ్చకెక్కిస్తున్నారు. బాగా ఆలోచించండి వానుగారు వసంత మీ శిష్యురాలు కదా? ఆమెపై ఆ మాత్రం కనికరం చూపించలేరా?' అంది బ్రతిమాలుతూ యామిని. యామిని మాటలకు కరిగిపోయాడు వాను. ఆ యి వా విద్యార్థులకు ఏదో సమాధానం చెప్పాలిగా!

'మీరు మంచివారు అంతగా అడుగుతున్నారు. కాబట్టి మా వాళ్ళను ఏదో విధంగా ఒప్పించి సమ్మె విరమణకు ప్రయత్నం చేస్తాను కాని ఒక వరకు ఇక వసంత ఎవరితోలికి రాకూడదు?అన్నాడు వాను.

యామిని సంతోషంగా 'అలాగే వానుగారూ చాలా థ్యాంక్సుమీరుచెప్పినట్లే వసంతను కట్టుదిట్టంలో పెడతాను! అంది.

* * *

కాలేజీ వాతావరణం తిరిగి ప్రశాంతమైంది. ప్రిన్సిపాల్ గారు యామినిని అభినందిస్తూ 'ఏదో అమ్మాయి, నువ్వే వసంతను దారిలో పెట్టాలి అనిరోధారు.

'క్షమాపణ చెప్పకుంటానే అన్ని సర్దుకున్నాయని వసంత లోలోన సంతోషించింది. కాని విద్యార్థులు. విద్యార్థినులు మాత్రం తనను చూసినప్పుడు అసహ్యించుకుని దూరదూరంగా తొలగిపోడం వసంత సహించలేకపోతూంది. ఇంతకు పూర్వం వసంత ప్రిన్సిపాలుగారి కూతురని గౌరవించేవారు. ఇప్పుడు ఆ గౌరవం కూడా పోయింది. దాంతో వసంత ఖిన్నురాలైంది. తండ్రితో చెప్పి కాలేజీకి వెళ్ళడమేమానుకుంది.వసంతను ప్రిన్సిపాల్ గారే కాలేజీ నుండి పంపివేసారని అందరు అనుకున్నారు. క్రమక్రమంగా వెలరోజులు గడిచేసరికి వసంతను మరచిపొయ్యారు.

* * *

వసంత ఇప్పుడు ఇంటివద్దే ఉండి చదువుకుంటూంది. కాని మనస్సును ఎంత అదుపులో పెట్టుకోవాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు. ప్రేమించిన వానితోనే జీవితాంతం ఎందుకు కాలం గడపాలి? తనకు నచ్చిన వాని తోనే తనకు ఇష్టమున్నంత కాలం గడిపి వేరొక వ్యక్తిని తను ప్రేమిస్తే తప్పేముంది? పెళ్లిఅనేది మానవులు కల్పించుకున్నదికదా! దానికి అందరూ లోబడి ఉండాలనేది అవసరమవుతుంది, వసు పక్షాదులు సుఖంగా బ్రతకటం లేదా? అవన్నీ పెళ్లి చేసుకునే జీవిస్తున్నాయా? స్త్రీపురుషులు స్నేహితులుగా ఉండాలని ఉందేకాని వివాహమాడి స్త్రీపురుషునికి బానిసత్వం చేయడంలో అర్థంలేదు. సంకుచిత స్వభావులు ప్రేమికుల త్యాగాన్ని చూసి ఉర్ధ్వతో గర్హించవచ్చును. అంత మాత్రం చేత వారికి నష్టే నష్టమేమిటి? అని ఆలోచిస్తున్న వసంతకు కామమ్మ పిలుపు ఆమె ఆలోచనకు అడ్డువచ్చింది.

'వస్తున్నా పెద్దమ్మా' అంటూ వసంత వంటగదిలోకి వారితీసింది.

కంచంలోపడ్డించిన పదార్థాలను రుచి చూస్తూ అడిగింది. వసంత, "పెద్దమ్మా, పెళ్ళిచేసుకోకపోతే నష్టేనష్టమేమిటి?" 'అదేమిటమ్మా, అలా గడుగుతావు? వయస్సు వచ్చిన తర్వాత తనకు యిష్టమైన వానిని పెళ్లి చేసుకుని సుఖంగాలి అదేకదమ్మా మన హిందూ ధర్మం'అంది కామమ్మ.

ఏం, పెళ్లి తంతులేకుండా ప్రేమించిన వ్యక్తితో కాపురం చేయకూడదా? పిల్లల్ని కనకూడదా?' అని అడిగింది వసంత. 'తప్పమ్మా, తప్పు పెళ్లి అవకుండా సంసారమేమిటి? నా మొహం? ఒక వేళ కాపురం చేసి నా ఆ స్త్రీకి వంశంలో స్థానం లేదమ్మా అసు రాక్షసేది భార్యా భర్తల మనసులు కలిసి నప్పుడే సాధ్యమవుతుంది. వారికి పుట్టిన బిడ్డలపై ఎంతో అభిమానం వర్షడుతుంది. అంతేకాని వళువుల్లాగ విచ్చలవిడిగా తిరిగి వంశాక్షం పాడితే కాంపత్యం పశుప్రాయ మవుతుంది. అమ్మాయి వసంతా. నేను ఒక్కమాట చెప్తాను విను. భగవంతుడు మానవులకు ఆలోచనా శక్తినిచ్చాడు. దాని వల్ల మనం జీవితాలు సుఖవంతంచేసుకోడానికి ప్రయత్నించాలేగాని తప్పుదారి త్రొక్కి జీవితాంతం బాధపడకూడదు. పిచ్చితల్లీ. నీవింకా చిన్నపిల్లవు.సంసారమంటే ఏమిటో తెలియదమ్మానీకు! నామాటవిని వానుని పెళ్లి చేసుకో మీ వాన్నగారికని నచ్చితోమాటెట్టు, అనిహితోపదేశంచేసింది కామమ్మ.

వసంత చెయ్యి కడుక్కుని వాలు కుర్చీలోపడుకుని మళ్ళీ ఆలోచించసాగింది. పెద్దమ్మ చెప్పినదికొంచెం ఆలోచించవలసిన విషయమే. పశువులకు ఆలోచనాశక్తిలేదు. అందుచే వాటికి వివేకజ్ఞానముండదు. మరి మనుష్యులకు మేధాశక్తిని ప్రసాదించాడు! దాన్ని సద్వినియోగం చేసుకోమనేగా పెద్దమ్మహితబోధ. మరి తను తప్పుమార్గంలో ఆలోచిస్తూందా? ప్రేమించి పెళ్ళిచేసుకుంటేనే మంచి పేమో? ఎందరో వివాహం చేసుకున్న దంపతులు సుఖంగాలేం గడపడం లేదూ? వాళ్ళందరూ తనలాగేమొదట మాట్లాడి ఉండవచ్చును. కాని అనుభవం వున్న పెద్దమ్మ మాటలే సరియైనవని తోస్తూంది. అని వసంత నిద్రాదేవి ఒడిలో ఒరిగిపోయింది.

* * *

ఆరోజు ఆదివారం. పెలవుదినం కాబట్టి యామిని రిజాలో బయలుదేరి ప్రిన్సిపాలుగారింటికివచ్చింది. వసంతకు యామినిని చూచేసరికి ఎక్కడిలేని ఉత్సాహం వచ్చింది.

'రా యామినీ. ఇన్నాళ్ళకు నేను జ్ఞాపకంవచ్చానా?' అంది వసంత.

'లేదే వసంతా, కాలేజీలోవామితో కలసి కొన్ని ముఖ్యమైన పనులుచేస్తున్నాను. నిన్నెప్పుడూ తలచుకుంటూనే ఉంటాడువాను అంది యామిని.

'అయితే యామినీ. వాను నన్ను ప్రేమిస్తున్నాడంటావా ?' అంది ఆదోలా చూస్తూ.

'బాగానెఉంటే వసంతా. నిన్ను ప్రేమించకపోతే నన్ను ప్రేమిస్తాడుటే? అయినా నువ్వు కాలేజీకివావడం మానివేశావుకదా. వాను ప్రతిరోజూ అనుకుంటూనే ఉంటాడు నీ సంగతి' అంది యామిని నవ్వుతూ. 'నాకు అతనంటే ఇష్టమే ననుకో. కాని ప్రేమిస్తానేగాని పెళ్లి చేసుకోను' అంది వసంత.

'ఇది మరీబాగుంది! వెర్రికుదిరింది, తలకురోకలిచుట్టమన్నాడుట నీ లాటి వ్యక్తికై. అలాగునఉంది నీవరస. ప్రేమిస్తున్నా నంటావుమళ్ళీ పెళ్ళొద్దంటావు? నీమనోప్రవృత్తి ఏమిటో వింతగాఉంది.' 'అదికాదే యామినీ. నీవు ప్రాణ స్నేహితురాలవుకాబట్టిచెప్తున్నాను, నా మనసులోఉన్న విషయం ఏమిటంటే ప్రేమికులుగానే జీవించాలని, పెళ్లి చేసుకోకూడదని నా ఉద్దేశ్యం. మరి నీవే మంటావు?

'పెళ్ళిచేసుకుంటే వచ్చే నష్టమేమిటి? పెళ్ళయినతర్వాత ప్రేమించకూడదని ఎక్కడైనా ఉందా?' అందియామిని.

'ప్రేమించరనికాదు నాఉద్దేశ్యం. ఆడది కానిగానాడి ఉండవలసివస్తుందని,' అంది వసంత.

'పోనీ పిచ్చిదానా, కానిసత్యం లేదు బంధనంలేదు. అంతా మనచేతుల్లోనే ఉంది. నీ తెలివితేటలు ఉపయోగించుకుని పురుషుణ్ణి నీదెవ్వు చేతల్లో ఉంచుకోవచ్చును. అంతేగాని పెళ్లి చేసుకుంటే దాస్యవృత్తి చెయ్యాలని అనుకోడం కంటే బుద్ధితక్కువలేదు. నా మాటవిని హాయిగా వానుని పెళ్లి చేసుకో, అనవసరంగా మనసును పాడుచేసుకోకు' అని యామిని హెచ్చరించింది. వసంతకు ఈ హెచ్చరిక కనువిప్పు అయింది. పెద్దమ్మకూడా ఇదే సలహా ఇచ్చింది ప్రాణస్నేహితురాలైన యామినికూడా పెళ్ళిచేసుకోమని కోరుతూంది. యామిని చెప్పినట్లు స్త్రీ తన తెలివితేటలు ఉపయోగించుకుని భర్తను తన అధీనంలో పెట్టుకోవచ్చును. అని లోలోన అనుకుంటే వసంత.

ఇంతలో కామమ్మ రెండు కప్పుల కాఫీ తెచ్చింది.యామిని కాఫీత్రాగుతూ అంది "ఏం పెద్దమ్మా, వసంత పెళ్ళి ఎప్పుడు చేయిస్తావు?"

"నాదేముంది తల్లీ, అంతాఅమ్మాయి ఇష్టం." అంది కామమ్మ.

"అమ్మాయి వానుదేవరావునే చేసుకుంటుందిలే పెద్దమ్మా" అని యామిని గల గల నవ్వింది.

"పోపే, నువ్వు మరీను,నేను వానును చేసుకుంటానని పెద్దమ్మతో ఎందుకు చెప్పడం?" అంది వసంత.

"అయితే మీ నాన్నగారితో చెప్పమంటావా?" అంది యామిని వేళాకోళంగా.

సమయానికి రంగారావుగారు హాలులో అడుగుపెడుతూ అన్నారు "ఏమిటి యామినీ. నా సంగతి మాట్లాడుతున్నారు?"

"ఏం లేదండి, వసంత వానుదేవరావును పెళ్ళిచేసుకుంటానని పెద్దమ్మతో చెప్తూంటే....." అనినప్పే నింది యామిని. వసంత సిగ్గుతో తలవంచుకుని లోనికి వెళ్లిపోయింది.

"నిజమేనా కామమ్మా?" అన్నారు రంగారావుగారు. "అవు మనా బాబూ అమ్మాయి పెళ్ళికి ఇష్టపడింది" అంది కంఠంతో.

యామినీ, నీవు చేసిన సహాయం ఎప్పటికి మరువలేనమ్మా మీ స్నేహితురాలిని దారిలో పట్టావు. హాకంతే చాలు" అన్నారు ఆర్ద్రహృదయాలతో,

"దానికే ముంది మేష్టారూ, శిష్యురాలికి మీ ఆజ్ఞానుసారం వసంతకు హితబోధచేశానంతే" అని చెప్పి యామిని వెళ్ళిపోయింది.

"మంచి సంస్కారం కల పిల్ల" అని అభినందించారు రంగారావుగారు యామినిని.

* * *

వాను, వసంతల పెళ్ళి శుభ లేఖలు చూసి విద్యార్థులంతా విస్తుపోయారు. కారణం ఎవరికీ తెలియదు. కాని యామిని అన్ని విషయాలు చెప్పింది.

కాంతారావుగారు విలాయినుండి వచ్చారు. వసంత అందమైన పిల్లేనని అనుకున్నారు. వివాహం సలక్షణంగా జరిగింది. విందు భోజనాలతో పెళ్ళి ముగిసింది. రాత్రి పెళ్ళి వందిట్లో కూర్చుని నియ్యంకు లిద్దరూ ముచ్చటించు కుంటున్నారు.

"అయితే బావగారూ, అబ్బాయిని మా ఇంట్లోనే ఉంచుకోవాలని ఉంది. మీ ఉద్దేశ్యం తెలియవరుస్తే....." అని నసిగారు రంగారావుగారు.

"అదెలా కుదురుతుందండీ,అమ్మాయి మా ఇంటికే రావాలి. అంతేగాని ఇల్లరికపుటల్లుడిలా మీ ఇంట్లో ఉండవలసిన అవసరం ఏమొచ్చింది?" అని అన్నారు చిరు కోపంతో కాంతారావుగారు.

"అది కాదు బావగారూ, నాకు కూడా ఒక్కత్తే కూతురుగదా. అందుకని అన్నాను." అన్నారు దీనంగా.

"కాంతారావుగారు ఒకసారి పైకి చూసి ఇలా అన్నారు "అయితే ఒక పని చెయ్యండి. ఇప్పుడు ఈ వూళ్లో మీరు ప్రయివేటు కాలేజీలో కదా పని చేస్తున్నారు. దీనికి రాజీనామా ఇచ్చేసి విలాయి వచ్చెయ్యండి. అక్కడ మరొక ప్రయివేటు కాలేజి ప్రారంభిస్తున్నారు. మీకు అనుభవజ్ఞులు కనుక ఆ ప్రిన్సిపాల్ ఉద్యోగం మీకే వచ్చేటట్లు నేను సహాయం చేస్తాను. తర్వాత మనమంతా ఒకే ఇంట్లో సరదాగా ఉందాం" అని చెప్పేసరికి రంగారావుగారికి హృదయం తేలికపడింది.

"తప్పకుండా మీ సలహా పాటిస్తాను" అన్నారు.

* * *

విలాయిలో వానుకు ఉద్యోగం దొరికింది. ఇప్పుడు వసంత వానుతో సుఖంగా జీవిస్తూంది. ఒక రోజు రాత్రి గదిలో దంపతు లిద్దరూ మాట్లాడుకుంటున్నారు

"ఏం వసంతా, ప్రేమిస్తున్నావా? లేదా?" అన్నాడు వాను నవ్వుతూ.

"పోదురూ, ఏదో తెలియక అజ్ఞానదశలో ఏమేమో అనుకున్నాను" అంది వసంత.

"అయితే పెళ్ళి చేసుకుంటేనే బాగుందా?" అంటూ వాను వసంతను తగ్గరకు తీసుకున్నాడు.

"అవును మనం హిందువులం మన ధర్మాన్ని మనం పాటించాలి" అంది వసంత.

"అబ్బ కన్నాళ్ళకు కళ్ళు తెరుచాడు వసంతా!" అన్నాడు వాను.

"అంతా యామిని చలవ" అని చిరు నవ్వు చిలకరించింది.

ఆగ్నేయ-ఆసియా దేశాలతో సోవియట్ సాహిత్యసంబంధాలు

—జె. ఎ. చుగునోవ్

సోవియట్ యూనియన్‌కు ఆగ్నేయ ఆసియా దేశాలలోగల సాహిత్య సంబంధాలలో గొప్ప ప్రాముఖ్యతగల విషయం ఏమనే, ఆయా దేశాల రచయితల గ్రంథాలను రష్యన్ భాషలోకి ఇతర సోవియట్ భాషలలోకి అనువదించడం గత 7 సంవత్సరాలలోనూ. సోవియట్ ప్రచురణాలయాలు, 70 మంది భారతీయ రచయితల గ్రంథాలను దాదాపు 70 వరకూ ప్రచురించాయి.

ఉర్దూభాషలో షేక్ అహమ్మద్ షైఖ్, హసన్ దానిష్‌లగేయాలు,అహమ్మద్ నజీమ్‌క్వాస్మి మొదలైనవారి నవలలు. బర్మా భాషలో ముంగ్‌తన్ యలా గారల నవలలు ఇతర రచయితల కథలు. జానపదగేయాలు జానపద కథలు. కంబోడియన్ భాషలో మన్‌సోరెన్ రచించిన నవల ఇతర రచయితల కథలు, గేయాలు.నేపాలీ భాషలో రెండు గేయ సంకలనలు. థాయ్ భాషలో ప్రేమ్‌చాయా రచించిన నవలలు. నాటకాలు. పి బురన్ నవలలు సోవియట్ దేశంలో రచించిన నవల సింహళభాషలో మార్టిన్ విక్రమ సింఘె రచించిన నవలలు, చిన్న కథలు, గుణదాస అమరశేఖర, తె. వి. సేనాయక, పి. రత్నపాలగారల రచనలు, రష్యన్ తదితర సోవియట్ భాషలలోకి అనువదింపబడి ప్రచురింపబడ్డాయి.

ఆగ్నేయ ఆసియా దేశాల రచయితల గ్రంథాలకు అనువాదాలన్నీ ఆయా మాతృభాషలనుండే జరుగుతున్నాయి. సింహళ, థాయి, బర్మా నేపాలీ మొదలైన భాషలనుండి భారత, పాకిస్తాన్ దేశాలలోని వివిధ భాషలనుండి అనువాదాలు చేయగల రచయితలు సోవియట్ దేశంలో వున్నారు. అలాగే ఆగ్నేయ ఆసియా దేశాలలో రష్యన్ భాషను నేర్చుకునే వారి సంఖ్య ఎక్కువ అవుతున్నకొద్దీ, రష్యన్, తదితర సోవియట్ గ్రంథాలకు, ఆయా భాషల అనువాదాలు కూడా ఎక్కువ అవుతాయని మా విశ్వాసం.

రచయితలతో పరిచయాలు

వివిధదేశాల రచయితలతో మా పరిచయాలు ఒకేసారి ఎక్కువ అవుతున్నాయి. సమీపంగా ప్రతిరచయిత మనస్సులోవున్న నేటి సాహిత్య సమస్యలను గురించి ప్రయోజనకరమైన చర్చలను జరపడానికి వీలవుతుంది.

గత సంవత్సరం మాస్కోలో జరిగిన ఆసియా, ఆఫ్రికా దేశాల రచయితల గోష్ఠిలో నవలల గేయాల అనువాదాలకు సంబంధించిన సమస్యలు చర్చించబడ్డాయి. అందులో పైవిషయాలను గురించేకాక, జాతీయ సాహిత్యాన్ని అభివృద్ధిచేయడం ఎలాగ? సమకాలీన వాస్తవిక రచనా విధానపు పరిణామంలో జానపద సాహిత్యపు పాత్ర ఏమిటి? మొదలైన విషయాలుకూడా చర్చించబడ్డాయి.

కంబోడియన్ రచయిత్రి సిథోన్ సమన్, "డిపిచిందు 'కంబోడ్జె' పత్రికకుయిచ్చినఇంటర్వ్యూలో"జలాలన్నారు "ఒకరి సాహిత్యంతో మరొకరికి పరిచయం ఏర్పడడానికి, జాతీయ భాషను అభివృద్ధి చేసుకోవడంలోవచ్చే సమస్యలను చర్చించడానికి యీ సమావేశం చక్కని అవకాశాన్ని కలిగించింది. ఆసియా, ఆఫ్రికా దేశాలనుండి వచ్చిన రచయితలు. సోవియట్ రచయితలు తమ స్నేహభావాన్ని, సంమీభావాన్ని ప్రదర్శించడానికి అవకాశం కలిగించింది."

ఆగ్నేయ ఆసియా దేశాలనుండి వచ్చిన రచయితలు చాలామంది సోవియట్ దేశంలో సంధారంజరిపి. అక్కడి పారిశ్రామిక సంస్థలను, వ్యవసాయ సంస్థలను సందర్శించారూ. సోవియట్ దేశాలలోని నాటకశాలను సంగీత కళనుగురించి తెలుసుకున్నారు. అనేకమంది కార్మికులను, కర్షకులనూ, మేధావులను కలుసుకున్నారు.

సోవియట్ రచయితలు కూడా ఆగ్నేయ. ఆసియా దేశాలను తరచు సందర్శిస్తున్నారు. ఇటీవలి సంవత్సరాలలో యెవ్‌గని దోల్మతోవిస్కీ, బోరిస్ చూర్కిన్, అనూర్ అలిమజిలోవ్, మైఖేలు అలెక్సియెవ్. రస్జ్‌జాబజ్జాన్ మొదలైన సోవియట్ రచయితలు భారతదేశాన్ని సందర్శించారు. విసెవలోద్ దాచెవోవ్ లియోనిద్ పాలెలెవ్‌లు సింహళ దేశాన్ని, వెర్గిస్కిర్నోవ్ బర్మాదేశాన్ని సందర్శించారు.

సోవియట్ రచయితలకూ, ఆగ్నేయాసియా దేశాలలోని రచయితలకూ మధ్యసాహిత్య సంబంధాలు, పరిచయాలూ విజయవంతంగా కొనసాగుతూ అభివృద్ధి చెందుతాయి అని నమ్మవచ్చు.

మాయమైనపంచదార

—బ్రనా త్రిపున్‌చెవిచ్

ప్రతి వారంలోనూ ఒక గురువారం వుంటుంది. వారి మనిషి జీవితంలో అలాంటి గురువారాలుచాలావుంటాయి వాటిలో ఏదో ఒక గురువారంనాడు ఏదో ఒక అసాధారణ సంఘటన కూడా జరుగుతుంది. అప్పుడు ఆ గురువారం వారి మనస్సులో ఎల్లకాలం జ్ఞాపకం వుంటుంది.

స్త్రీలు కూడా అలాంటి గురువారంతో పోల్చవచ్చు. పురుషుడు తన జీవితంలో చాలా మంది స్త్రీలనుకలుసుకుంటాడు. కాని, వాటిలో ఒకరు మాత్రమే ఎవరితోనూ పోల్చడానికి వీలులేకుండా ప్రత్యేకంగా ఉంటారు.

అలాంటి అసాధారణమైన యువతిని ఒక యువకుడు తన తల్లిదండ్రులకు పరిచయం చేసే నిమిత్తం తన యింటికి తీసుకువెళ్లాడు. ఆమెవచ్చి కుర్చీలో కూర్చోగానే ఆ యింటిలోనివారందరికీ ఆమె మీద అవాజ్యమైన ప్రేమ ఏర్పడింది. ఆ యువకుని తల్లిదండ్రులు సంతోషాతిశయంతో ఒకరి మొగాలోకరు చూసుకున్నారు. అతని చిన్న తెల్లెలు, వాళ్లింట్లో పెరిగే పిల్లి, ఆ యువతి ఒడిలో కూర్చోడం కోసం పోటీలు పడి తెబ్బలాడుకున్నంత పని చేశారు. ఆ యువతి పిల్లిమాట్లాడలేదు ఒక చిరునవ్వు మాత్రం నవ్వింది. మనిషి జీవితంలో అనందదాయకమైన ఒక గురువారంలాగ వుంటా యువతి.

ఆ సాయంకాలం వారింట్లో ఒక పండుగలాగ వుంది తన కొడుకు సంతోషాన్ని చూసి పరవశురాలైపోయిన వాళ్ళ అమ్మ కూతురికి ఒక పెద్ద తెబ్బాడు పంచదార నిచ్చింది. అలా యివ్వడమనేది అదే ప్రథమం సాధారణంగా పాలలోనే పంచదారను కలిపి యివ్వడం మామూలు. ఎందు చేతనంటే, పిల్లల చేతికి పంచదార యిచ్చి వేసుకోమంటే ఎక్కువ వేసుకుంటారు. దాని మూలంగా వాళ్ళ వళ్లు పాడైపోతాయి. అందుకని, వాళ్లమ్మ కొద్ది పంచదారను పాలలో కలిపి ఆ పిల్లకు ఇవ్వడం అలవాటు చేసింది.

"ఈ పంచదారను నీవే పాలలో కలుపుకో"అని చెప్పి యిచ్చిందామె.

ఆ పిల్ల. కొత్తగా వచ్చిన యువతి నుండి తన దృష్టి మరలించకుండానే పంచదారను పాలల్లో వేసుకుంది. ఆ తరువాత రొట్టెను తుంచుకుని తింది.

రొట్టె తినడం అయాక, పాలల్లో నుంచి ఆ పంచదార తీసుకుని తిందామని చెంచాతో తీయబోయింది. కాని ఆ పంచదార అక్కడ లేదు.

"నా పంచదారఎవరుతీసుకున్నారు? అని కోపంతో అడిగిందా పిల్ల.

"నువ్వేగా పాలల్లో వేసుకున్నావు" అంది వాళ్ళమ్మ,

"ఆ సంగతి నాకు తెలుసు కాని అది అక్కడ లేదు. ఎవరోతీసేసుకున్నారు" అని పేడవడం మొదలు పెట్టింది.

వాళ్ళమ్మ, నాన్న, అన్న వగలబడి నవ్వారు.

"నా పంచదారఎవరుతీసుకున్నారు? చెప్పండి" అని ఆ పిల్ల మొండిగా డిమాండు చేసింది.

అప్పుడు. కొత్తగా వచ్చిన ఆయువతి కూడా మిగతా వాళ్ళతోపాటు కలిసి నవ్వింది. నవ్వకుండా వున్న వాళ్లు ఆ చిన్నపిల్ల, పిల్లిపిల్ల మాత్రమే. ఎందుచేతనంటేతన పంచదారను ఎవరో కాజేశారు గనుక ఆ పిల్లకు కోపంగా వుంది. నవ్వుతారు. పోతే, పిల్లిపిల్లకు నవ్వడం రాదు.

"నా పంచదారను వాకు యిస్తారా ఇవ్వరా?" అని పేడవడం మొదలు పెట్టింది.

వాళ్ళమ్మ మరో తెంలాడుపంచదార తెచ్చి యిచ్చిన తరువాతనేపేడువుమాని, కుదుటపడింది. దానిని పాలలో కలుపుకోలేదు. చిలిపి నవ్వు నవ్వుతూ చెంచాతోటే చప్పరించడం మొదలు పెట్టింది.

చిన్న పిల్లలు పెండలాడే నిద్రపోవాలి. కాని, పెళ్ళి పడుకోమంటే ఆ పిల్లకు కాళ్ళకలిగింది. నిద్ర రావడం లేదని చెప్పింది. ఏలాగైతేనేం మరి కొంతసేపటికి వారా పిల్లను నిద్రపుచ్చారు.

ఆ యువతి రాక ఎంత ఆనందదాయకమైనా. ఎక్కువ సేపు ఆమె ఇక్కడ వుండజాలదు కదా! ఆ యువకుడు ఆమెను వాళ్ల యింటిదగ్గర దిగబెట్టి కావడానికి బయలుదేరాడు వారిలో వాళ్ళిద్దరూ చేయి చేయి పట్టుకుని కులాసాగా నడిచిపోతున్నారు. ఆమె చెయ్యి వున్నంత మృదువుగా యింకే యితర యువతి చెయ్యి వుండదనిపించిందతనికి.

"ఇంతకీ, ఆ పంచదారను ఎవరు తీసుకున్నట్టు? అని అడిగిందామె."అది, పాల గ్లాసులో వేసుకోడం నేనుకళ్లారా చూశాను.కాని. తరువాత అది అక్కడ లేదు" అన్నాడా యువకుడు.

ఆ యువతి నవ్వుతోందని అనుకున్నాడతడు. కాని ఆమె కళ్లల్లో చూసినపుడు. ఆమె పరిహాసమాడుతోందని లేదని అమాయకంగానే ఆ ప్రశ్న వేస్తాం దని అర్థమైంది. అతని ఒళ్లు గగుర్పొడిచింది

ప్రతి మనిషి జీవితంలోనూ అనందదాయకమైన గురువారంతోపాటు ఒక అసాధారణమైన తలిసినక్కువ ఇంకొక వారం కూడా వుంటుంది.

ఆ యువతి ఉరేడాను.

అయినా ఆ యువకుడు ఆమెను ప్రేమిస్తున్నాడు.ఎవరేం చెయ్యగలరు?

బ్రిటన్‌లో అంధులకు ఉద్యోగ సౌకర్యాలు

—స్టీవెన్ స్కాట్‌మన్

నలభై సంవత్సరాలు దాటిన అంధులు నీడను కూర్చుని చేసే పనికికూడా పనికిరారని ఇటీవలి వరకూ భావించేవారు. బ్రిటన్‌లో యీనాడు 60సంవత్సరాలు దాటిన అంధులు పారిశ్రామిక సంస్థలలో పనిచేస్తున్న తీరును వివరించే వ్యాసమిది.

యాభై సంవత్సరాలు దాటిన అంధులు ఇక దేనికి పనికిరాదని భావించడం పొరపాటు. ఈనాడు ఇట్టి స్త్రీ పురుషులు 4,000 మంది పరిశ్రమలలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఇంకో 2,500 మంది వాణిజ్య సంస్థలూ,వైద్య వృత్తివంటి వాటిలో పనిచేస్తున్నారు. ఇంకో 440 మంది పారిశ్రామిక సంస్థలు విశ్వవిద్యాలయ సంస్థలూ, విద్యా సంస్థలవంటి వాటిలో ఉన్నతపదవులలో పనిచేస్తున్నారు.

అటివిధాత్రి బాసకే ఎవరో ఒకరు పనిచెయ్యడానికి దొరికితే, చాలుననే పరిస్థితి రెండవ ప్రపంచయుద్ధంలో వర్ధిల్లగా, ప్రయోజనకరమైన పనులకు అంధులను నియమించే ధోరణి ప్రారంభమైనది కేవలం, అనుభవం వలితంగా అంధులు చాలా ప్రయోజనకరంగా పనిచేయడం జరిగినది. ఈనాడు అంధులు కూడా మిగతావారి వలెనే మామూలు ఉద్యోగములలో పనిచేస్తున్నారు.

అంధులు చేయగల ప్రత్యేక ఉద్యోగాలను నియంత్రించడంలో రాయల్ ఇన్స్టిట్యూట్ వంటి సంస్థలు శ్రమపడవలసిన పరిస్థితి ఈనాడు లేదు, పారిశ్రామిక సంస్థలలో అంధులకు ఉద్యోగాలనివ్వడానికి కార్యక్షమత 1961లో కార్మిక శాఖ స్థీకరించినది. అయితే వాణిజ్య సంస్థలవంటి వాటిలో అంధులకు ఉద్యోగనియామకాలనునియంత్రించడంలో కార్మికశాఖతో అంధులకు సహాయపడే రాయల్ ఇన్స్టిట్యూట్ సహకరించుచున్నది.అంధులకు తగిన ఉద్యోగాలు చూపించేందుకు సమగ్రమైన మందిలి ఒకటి ఏర్పడినది.

యంత్ర పరికరాలలో అంధులు పని చేస్తున్నారు. ఇంజనీరింగ్ పరికరాలను కూర్చడం వంటి వాటిలో అంధులు పనిచేస్తున్నారు. పరిశ్రమలలో ఉన్నతి పర్యవేక్షణవంటి పనులు చేస్తున్నారు. బంగీలు కట్టే పరిశ్రమలో అంధులు పనిచేస్తున్నారు.

ఉన్నత పదవులలో

సివిల్ ఇంజనీర్లు, శిల్పులూ, ఉత్పత్తి విభాగం మేనేజర్లూ, పర్సనల్ మేనేజర్లుగా అంధులు పనిచేస్తున్నారు. వృత్తి చేస్తూండగానే అందులైనట్